# వసతి ఆనంది..

# ఆధునిక ఆనంద నిలయం





మధ్య తరగతి ప్రజానీకానికి ఆధునిక సౌకర్యాలున్న ఇళ్లను.. తక్కువ ధరలో అందించడానికి 'వసతి ఆనంది'కి శ్రీకారం చుట్టామని వసతి హౌసింగ్ చైర్మన్, సీఈవో పీవీ రవీంద్రకుమార్ తెలిపారు. బండ్లగూడలో చేపట్టిన హరిత సూత్రాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టు చేపట్టడం వల్ల ఐటీ వల ఐఎస్ఓ, బీఎస్ఓహెచ్ఎస్ఏఎస్ గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా ఆయన ప్రాజెక్టు వివరాల్ని తెలియజేశారు.

సిటీలో ఇళ్ల కొరత తీవ్రంగా ఉందని, ఒక అంచనా ప్రకారం ప్రస్తుతం నగరవాసులకు కనీసం రెండు లక్షల ఇళ్లు కావాలని రవీంద్రకుమార్ చెప్పారు. ''కానీ, సామాన్యులు సరితూగేలా ఆరంభించిన నిర్మాణాలను వేళ్ల మీద లెక్కపెట్టొచ్చు. అందుకే నగరానికి చేరువలో.. భవిష్యత్తు అభివృద్ధికి సమీపంలో.. ఆధునిక సదుపాయాలున్న గేటెడ్ కమ్యూనిటీ ఆరంభించాలనే నిర్ణయానికొచ్చాం. దానికి తగ్గట్టు బండ్లగూడలో స్థలం దొరికింది. అప్పా జంక్షన్‌కు వెళ్లే దారిలో, ఆరె మైసమ్మ గుడి కంటే ముందు ఐదెకరాల విశాల విస్తీర్ణంలో వసతి ఆనందిని ఆరంభించాం. నిర్మాణ పనులు జోరుగా సాగుతున్నాయి. అటు గచ్చిబౌలికి కానీ ఇటు శంషాబాద్ విమానాశ్రయానికి కానీ మా ప్రాజెక్టు నుంచి సులువుగా రాకపోకలు సాగించొచ్చు. లంగర్‌హౌస్ ఫ్లైఓవర్ అందుబాటులోకి రావడం వల్ల ఇక్కడ్నుంచి సిటీకి ప్రయాణించడమెంతో తేలికైంది'' అని చెప్పారాయన. ఇంకా ఏం చెప్పారంటే...

- ప్రాజెక్టు వ్యయం రూ.72 కోట్లు. ఫ్లాట్ల సంఖ్య 480. సింగిల్ బెడ్‌రూమ్ ఫ్లాట్లతో పాటు 262 చదరపు అడుగుల స్టూడియో ఫ్లాట్స్ కూడా ఉన్నాయి. ప్రస్తుతం 880-1,100-1,250 చదరపు అడుగుల ఫ్లాట్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయి.
- బండ్లగూడ చుట్టుపక్కల తక్కువ విస్తీర్ణం గల గేటెడ్ వెంచర్లు లేవు. విస్తీర్ణం తక్కువున్నా ఆధునిక సదుపాయాలను అందించే విషయంలో రాజీపడం. క్లబ్‌హౌస్, జిమ్, స్విమ్మింగ్ పూల్, సూపర్ మార్కెట్, స్కూల్, ఆసుపత్రి, టెన్నిస్ కోర్టులు వంటివి ఏర్పాటు చేస్తాం. ఆకట్టుకునే ల్యాండ్‌స్కేపింగ్, థీమ్ గార్డెన్లతో చూడచక్కగా 'ఆనంది'ని అభివృద్ధి చేస్తాం. హరిత భవనాల నిబంధనలకు అనుగుణంగా.. గాలి, వెలుతురు ధారాళంగా ప్రసరించేలా మా నిర్మాణం ఉంటుంది. ఇందులో నివసించే వారికి విద్యుత్తు బిల్లులు సుమారు 20 శాతం తగ్గుతాయి. భూగర్భ జలాల వృథాను అరికట్టవచ్చు. ఎస్టీపీ ప్లాంట్ వల్ల ఇది సాధ్యమవుతుంది. ఇలాంటి ప్రమాణాలు పాటించడం వల్లే 'వసతి ఆనంది'కి ఐఎస్ఓ, బీఎస్ఓహెచ్ఎస్ఏఎస్ గుర్తింపు లభించింది.
- మా నిర్మాణాల నాణ్యతను పరీక్షించే బాధ్యతను మూడో సంస్థకు అప్పగించాం. బ్యూరో ఆఫ్ వెరిటాస్ మా నిర్మాణ నాణ్యతల్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తుంది. ప్రస్తుతం మా నిర్మాణం 70% పూర్తయ్యింది. ఫ్లోరింగ్, అంతర్గత పనుల్ని జోరుగా జరిపిస్తున్నాం.
- మా ప్రాజెక్టులో నివసిస్తూ.. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, గచ్చిబౌలి ఐటీ కారిడార్‌లలో ఉద్యోగం చేసే వారికోసం ప్రత్యేకంగా బస్సులను ఏర్పాటు చేస్తున్నాం. వీరంతా ఉదయం ఇక్కడి నుంచి బయలుదేరి తిరిగి అవే బస్సుల్లో సాయంత్రం ఇంటికి చేరుకోవచ్చు.